# తెర వెనుక

సు లో చ న

ఉత్కళ రావుకు ఉద్యోగం వచ్చింది. ఎనభై రూపాయలిది. ఆ అదృష్టం కేవలం భార్య దన్నారు. కాకపోతే కాపరానికొచ్చిన నాలుగో నాడే అలాటి ఉద్యోగం రావటమేమిటన్నారు. మనవాళ్ళ తెలివితక్కువతనం వీటిల్లోనే వుం టుంది అధికంగా. పెళ్ళిగాకముందునుంచీ తిరు గుతూంటే, లభించిన వుద్యోగాన్ని ఏమీ కారణం లేకండా కేవలం భార్యమూలంగా, అదృష్టం అనుగ్రహంగా వచ్చిందనడంలో ఉత్కళ రావుకు నమ్మకం ఏకోశానా లేదు.

ఆమాత్రపు ఉద్యోగం రావడానికి ఉత్కళ రావు బి. ఏ. చదివిన వాడైనా తిరగటాలూ, డబ్బుఖర్చుకావటాలూ తప్పలేదు. ఏ 'హిందూ' లోనో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' లోనో అడ్వర్టై యిజ్ మెంట్ చూసేవాడు. వెంటనే కవరులో అప్లికేషను పంపించేవాడు. కొన్నాళ్లు ఎదురు చూసేవాడు. తప్పకుండా పిలుస్తారనుకునేవాడు. అలా పది పదిహేను అప్లికేషన్లు పంపుకొని నిరాశ చెంది ఏకంగా ఆ ప్రయత్నం మానేశాడు. కొన్నాళ్లు తిరిగొస్తున్నప్పుడూ ఉద్యోగం దొరక లేదు అన్నప్పుడల్లా గొప్ప ఉద్యోగాలొస్తాయి తప్పకుండా అంటున్నారు. నిజమేనని అను కున్నాడు, నమ్మాడు. అంతమంది పెద్దలు చెప్పాల్సిన అవసరాన్ని వాళ్లెందుకు కలిగి వుంటా రని అనుకున్నాడు. కాని అలాతను అనుకోవడం కేవలం పొరబాటని కొద్దిరోజుల్లో తెలిసిరాగా అలా తిరగటం మానివేశాడు.

ఇంతలో పెళ్ళి. కట్నం అట్టే తగినంతా రాలేదు. ఎక్కడికెక్కడికిలే. పిల్లమంచిదే, ఆ పెళ్ళికి కారణం ఉత్కళరావు తండ్రే. ఏదో బంధువులపిల్ల కట్నం తక్కువైతేనేమి, డబ్బు శాశ్వతమా అని చేశాడు. ఇష్టంలేకపోయినా అంగీకరించాల్సిన అగత్యం పట్టింది ఉత్కళ రావుకు.

పెళ్ళయిన దగ్గర్నుంచీ, అంతకు ముందు నుంచీ ప్రయత్నాలు పూర్తిగా చేయగా యిప్పటికి లభించింది ఉద్యోగం. ఇకతను జీవితంలో ఉద్యోగం చేయలేనని అనుకొని నిరాశ జెందిన రోజులుకూడా వున్నవి. కాని ఉద్యోగం లభిం చింది ఉత్కళరావుకు. అది వాళ్ళకు భార్య అదృష్టంగా కనబడుతున్నది.

తెనాల్లో (మరి ఏపేటలోనో) వున్నంతలో చక్కనిదట, కులమైనదట, సుందరికాస్త రెండు ... చాలుననుకో నీ జీతం, వెనక ఆడవాళ్ళు పిల్ల పోయేదేముంది అనుకున్నట్లుంది - అదీ ఇదీ, నాకొచ్చే వున్నంత పదిహేను రూపాయల జీతం కాస్త ... నౌకరీ ... దొరుకుతుందని అనుకోలేదతను. అయింట్లో చక్కగా హాయిగా కాపురం పెట్టాక పెళ్ళయిపోయాక తను ఆఫీసునుంచి వచ్చేదాకా ఏవో నవలలూ, మ్యాగ జీనులు చదువుకొంటూ వుండొచ్చు తన భార్య. ఒంటరితనం లేకండా కనీసం వారానికి రెండుమూడుసార్లు సినిమాలు చూడచ్చు. భార్యని తీసికెళ్లొచ్చు. హాయిగా కాలం హరించి పోతుంది. బస్తీజీవితాన్ని తనివితీరా అనుభ

పించొచ్చు. ఎలాగైనా వుద్యోగస్తుని దారివేరు అనే ఆలోచనలతో ఇంటికెళ్లాడు ఉత్కళరావు ఇల్లు మాట్లాడి

అత్తగారితో అంటున్నది. ఇరుగింటావిడో మరి పొరుగింటావిడో -

'చూడు పిన్నీ దానదృష్టం కాకపోతే కాపరానికొచ్చిన నాలుగు నెలలయిందో లేదో బంగారంలాంటి వుద్యోగం వచ్చింది. మనం ఎన్నను కొంటే ఏంలాభం ఏంచేస్తే ఏం ఫలితం దాని గీత బాగుండాలి'

'నిజమే నువ్వన్నట్టు దానదృష్టమే' అన్నది అత్తగారు

ఉత్కళరావుకు ఆశ్చర్యమేసింది ఇదేమిటి ప్రతివాళ్లూ భార్యని అదృష్టవంతురాలుగా చెప్పుకొంటున్నారు. తనేనా దురదృష్టవంతుడు! అయితే వుద్యోగం మరి తనకే ఎందుకు రావాలి? భార్య మూలంగా! భార్య ఏంజేసింది? నానారకాలుగా తిరిగిందితనయితే, డబ్బుఖర్చయిందితనకైతే.

బయలుదేరి తెనాలి వచ్చేటప్పుడు మామ అలాగే అన్నాడు భార్యతో -

"అంతా మన పిల్ల అదృష్టం, మగవాడు పైకి రావాలంటే స్త్రీ అదృష్టంమీద ఆధారపడి వుంటుంది" అన్నాడు. ఉత్కళరావు ఏదో అనబోయి అనాలని అనుకొని చటుక్కున ఆగిపోయాడు.

ఉద్యోగంలో ప్రవేశించాడు ఉత్కళరావు బాగా పనిచేశేవాడు నమ్మికగల మనిషని మేనేజరు చాత అనిపించుకోడానికి ఎక్కువరోజులు పట్టలేదు- రోజూ రెండుమైళ్లు ఎండలో, వానలో, బురదలో, ఇసుకలో, గాలిలో నడిచి వెళ్ళేప్పుడు, బడి జీవితంలో అనుకొనేవాడు, తను ఈ ఈడులో ఇంత కష్టపడ్డా కాస్త వుద్యోగంలో వచ్చాక సుఖపడవచ్చు"అని. అది ఇప్పుడు నిజానికి వచ్చింది, ఆ కేసునించి యింటికెళ్ళేప్పటికి రెండో గుమ్మంలో ఎదురవుతుంది భార్య - నవ్వుతూ, - అహ్వానిస్తూ !

* * *

బండెడు సామాను కూలివాడి సహాయంతో కారులోంచి దించి బండెద్దు బండికోసం ఎదురు చూస్తున్నాడు ఉత్కళరావు. ప్రక్క నుంచునుంది భార్య నాలుగునెల్ల పిల్లవాణ్ని ఎత్తుకొని.

"ఏమిటి విశేషం సామానంతా వేసుకొని వస్తున్నావు" అన్నాడు పంతులు రోడ్డుమీదవుండి. పదిగంటలకు వస్తానన్న కూలీలు పదీ ముప్పావైనా రాలేదు ఎందుకనీ అని ఆలోచిస్తూ !

"భార్య అదృష్టం అయిపోయింది" అని అనదామనుకొని, ఏమీ మాట్లాడలేదు. చివరకు తేరిపారచూసి వెళ్ళిపోయాడు పంతులు. ఈ ఆకస్మిక రాకకు అత్తమామలు ఆదిరిపోయారు ముచ్చటగ పదిరోజులు ఉట్టి పెట్టురుంటామని కబురు చేస్తే "ఏమీమిరా వల్ల గాదిప" అన్న అల్లుడూ; "ఇప్పుడే తొందరేముంది, నే లేకపోతే వీరుండలేరు" అని అన్న కూతురూ ఇంతతొందరగా రావడానికి సన్నిహిత కారణాలేమిటి? అని ఆలోచించాడు మామ.

తరువాత తెల్సింది. అసలుకారణం, ఉత్కళరావు రసికుడు, ఆడవాళ్ళ విషయంలో పూర్తిగా. ఈ ఉద్యోగం వూడటానికి ఆ తత్వమే ముఖ్య కారణం. నమ్మకంగా పనిచేస్తూన్నవాడుగదా, బాగానే వ్యవహారకర్తగా వుంటున్నాడు గదా జీవితంలో ఎత్తుపల్లాలు లేకుండా వచ్చిన వాడులా వుంది అని ఆ ఆఫీసు మేనేజరు ఉత్కళరావును మంచిగా తీసుకొని, కాఫీలకు, టీటకు, ఫలహారాలకూ ఆహ్వానించడం ఆరంభించాడు. అంత వరకూ రైట్ !

మేనేజరుకు, తన భార్యలో పాతివ్రత్యం పూర్తిగా లేదు, ఏ పాపకారణంగానో పూర్వ జన్మ వికృతంవల్లనో నశించింది, కాస్త తీరు గల మగవాణ్ని చూస్తే మనసు చలిస్తుంది అనే ఆలోచన ఎన్నడూ రాకపోవడంచాత వాళ్ళను ఏ విధంగా అనుమానించడంగాని, చాటుమాటులు కాయడంగాని చేయలేకపోయాడు, ఆ కారణంగా

వాళ్ళ ప్రణయం ప్రచండరూపంగా పరిణమించింది. అక్కడికీ మేనేజరుకు చెప్పారు ఎవరో ఆటకాయ వెధవలు, పాపం! తనకి గిట్టనివాళ్లు, తనని అవమాన పర్చాలని ఆలా చేస్తున్నారని అనుకోగలిగినాడు గాని మేనేజరు ఈ విధంగా అయిందని అవగాహన చేసుకోలేదు వ్యవహారం బయటపడ్డాకగూడా ఏమీగూడ అనిలేనివాడని కాదుగానీ మొత్తం విషయంలో భార్యనుమాత్రం ఏమీ అనలేదని చెప్పొచ్చు,

పుకార్లు పునోభివృద్ధి కాగా మేనేజరు, ఒక రోజు ఈ తతంగాన్ని పట్టుకున్నాడు, ఉత్కళరావుకు భూమి గుండ్రంగానే తిరుగుతూంది అనే అంతర్య సత్యం బాహ్యంగానే అనుపించింది. ఒక్క చిరుచెమట్లేమిటీ - వెధవది వేడి కాఫీ త్రాగితే బోస్తయ్ చెమట్లు. ఇక్కడ అదిగాదు అర్థం. అయినా ఉత్కళరావు నరకంలోకి వెళ్ళిపోతున్నట్టు గ్రహిచాడు. మేనేజరు అన్నాడు— తొణకని గళంతో —

"నిన్ను నేను నమ్మింది- ఇలాంటి పనులు చేస్తావనేనా? ఇందువల్ల నీవు ఎంతబాధని అనుభవిస్తావో కొద్ది గంటల్లోనే తెలుస్తుంది. ఈ దాటు వ్యవహారం ఎన్నిరోజుల్నుంచి జరుగుతూన్నది అనేది నాకు లెక్కకాదు, ఇప్పుడు నేను కళ్ళారా చూసింది. కళ్లారా చూసిఅదిరిపోయి నమ్మకని విండించే దృశ్యాల్లో ఇది మూడోది. ఏది ఏమైనా తెరలోపల వుండేది తెల్లగుడ్డ కాదని తెల్చుకోవడమే కష్టంకాని తెల్చుకొన్నాక తెగ నరకడం తేలికే.

ఈ వేదాంతం ఉత్కళరావుకు అర్థం అవలేదని అనలేముగాని తను ఈ వుద్యోగానికి నీళ్లొదులుకోవల్సి వస్తుందని వూహించుకున్నప్పుడు, ఆ భావం మేనేజరు మాటల్లో ధ్వనించినప్పుడు—ఎలా వ్యధజెందాలో అలా వ్యధజెందాడు.

# విప్లవం

యమ్. యస్. శర్మ

ఎక్కడిదా పిలుపు
ఏదోదూరంగా వినవస్తూన్నది.
నాచుట్టూ ప్రతిధ్వనిస్తూన్నది
నాలో నరాలందు నదిలా ప్రవహిస్తూన్నది
ఎక్కడిదా పిలుపు
ఏదో అణిగివున్న మహత్తర శక్తి వికసించిందా పిలుపుతో.

వేలాది ప్రజల తిరుగుబాటు
ఆయుధ కర్మాగారాలను
నిలువున దోచేస్తున్నారు వారు.
మరఫిరంగుల మహోద్వేణితో
మారణాయుధాల జోలపాట
విప్లవవీరుల విలయతాండవం
ఫాసిస్టు పరిపాలనకు స్వస్తివాచకం
యుగయుగాల దాస్య శృంఖలాలనిఛేదిస్తూ
కోటానుకోట్ల వీరులు ముందుకుపోతున్నారు
ముందున్నదిఉజ్వల భవిష్యత్తు
వెనుకపడ్డది రాకాసుల పరిపాలన
విప్లవం, విప్లవం, విప్లవం
ఎవరు వారు?
మండుతూన్న ఆకాశంకింద
అణగారిన మానవులా?
ధనవంతులు దోచేయగ మిగిలిన అస్థికలా?
నిరంకుశ ప్రభుత్వ పదఘట్టనలో
పడినలిగిన అమాయకుల ఆత్మలా!
అనాదగణ, అసంతృప్తితో
జీవితాన్ని లాగలేక లక్షల జనసమూహం
విప్లవ నినాదంతో విరుచుకు వస్తున్నారు.
జ్వాలలవలె ఉద్దీపితులై వస్తున్నారు.
విజయ భేరి ప్రోగిస్తున్నారు.

త్యాగశీలుర్ల తోరణాలు
స్రవించిన రక్తపు సెలయేరుల పూలమాల!
నవప్రపంచం లోని ఉజ్వల భవితవ్యానికి
ఉత్సాహిత హృదయాల స్వాగతం!
విప్లవం! విప్లవం! విప్లవం!